RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 36 | పేజీలు : 4 | శుక్రవారం 7 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

- జెన్-జీ నిరసనకారులు దేశ వ్యతిరేకులు కారని చెప్పిన భగవత్
- భగవత్ మాటలను బీజేపీ నేతలు పాటించాలని అభిజిత్ దీప్కే సూచన
- బీజేపీ నేతల పాత వ్యాఖ్యలను గుర్తు చేసిన అభిజీత్ దీప్కే

### డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు

# భయమెందుకు?

- డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన
- లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ
- డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్
- విద్యా దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్



**అమరావతి**

డీఎస్సీ-2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇంతగా దిగజార్చుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లెదుటే ఈ దౌర్జన్యం జరిగిందని, టెంట్లు పీకేసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగులపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం విజయవాడకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా దీక్షా శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ తెలిపారు.



## ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు మా అంతర్గత విషయం

- అమెరికాకు భారత్ గట్టి కౌంటర్
- ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

### చెప్పని వాటిని కూడా

# అమలు చేస్తున్నాం

- చీరాలలో 'నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సాయం
- చేనేత వర్గాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్, పెన్షన్ పథకాలను వివరించిన సీఎం
- చీరాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ




**అమరావతి**

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం కొత్తపేట గ్రామంలో 'నేతన్న సేవలో' అనే కొత్త పథకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 179 కోట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకునే ఆగస్టు 7వ తేదీని మరపురాని రోజుగా మార్చాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా, చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామనడానికి 'నేతన్న సేవలో' పథకమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. చేనేత కేవలం ఒక వృత్తి కాదని, అది భారతీయ సంస్కృతికి, దేశం గర్వించదగ్గ కళకు ప్రతీక అని కొనియాడారు. ఒకప్పుడు చేనేత ఉత్పత్తులతో 'మినీ ముంబై'గా పేరుగాంచిన చీరాలకు తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేనేత వర్గాల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా కింద రూ. 4,000 పింఛను అందిస్తున్నామని, దీని ద్వారా 85 వేల మందికి ఏటా రూ. 420 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు.



## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు
- బీజేపీ సీరియస్ వార్నింగ్!



### చేనేత కార్మికుల సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం

- పీపుల్స్ ప్లాజాలో వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల
- రైతన్నకు, నేతన్నకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి
- 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామన్న మంత్రి

**హైదరాబాద్**

చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. భారతీయ సంస్కృతికి, వారసత్వానికి చేనేత ప్రతీక అని, గద్వాల, పోచంపల్లి, నారాయణపేట వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు, నేతన్నకు సమాన ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి తెలిపారు. చేనేత రంగానికి ఇప్పటివరకు రూ.980 కోట్లు విడుదల చేశామని, అందులో చేనేత రుణమాఫీ కింద రూ.49.27 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. 'నేతన్న భరోసా' ద్వారా ఏడాదికి రూ.18,000 ఆర్థిక సాయం, 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, ఐఐహెచ్‌టీ ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను నిర్వహిస్తామని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### తెలంగాణలో అధికారం కోసం

# బీజేపీ వ్యూహం?

- తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్
- అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పటిష్టత



తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది.. అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పటిష్టత, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో జాతీయ నేతలు సునీల్ బన్సాల్, అభయ్ పాటిల్ తోపాటు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు హాజరవుతున్నారు. ప్రస్తుత తెలంగాణ రాజకీయ పరిస్థితులపై సమగ్ర సమీక్ష జరగనుంది. ఇటీవల కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షుల నియామకాలు జరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ విస్తరణపై జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జూన్ నెలలో నితిన్ నవీన్ తెలంగాణ పర్యటన తరువాత రాష్ట్ర నాయకత్వం చేపట్టిన కార్యక్రమాలు.. రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడానికి అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రతి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, సంస్థాగత అంశాలు, క్షేత్ర స్థాయి నివేదికలపై సమీక్ష జరగనుంది. పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించి జాతీయ నాయకత్వం రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేయనుంది. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ మరింత దూకుడు పెంచే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**పార్టీలో మొదలైన ఐక్యత రాగం..!**

తెలంగాణలో అధికారం సాధించాలంటే మొదట నేతల మధ్య ఐక్యత అవసరం. ఆ దిశగా ప్రస్తుత పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. వరుసగా కేంద్రమంత్రులను కలిసి తెలంగాణ అంశాలపై విజ్ఞాపనలు ఇవ్వడం.. పార్లమెంట్ ఆవరణలో గ్రూప్ ఫోటోలు దిగడం ,కలిసి పనిచేయడం మొదలైంది. కేంద్రమంత్రి బండి సంజయ్ -- ఈటల రాజేందర్ మధ్య సమన్వయం వంటి పరిణామాలు జరిగాయి. బండి సంజయ్ బీజేపీ ఎంపీలతో వరుసగా విందు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న దిశగా మొదట పార్టీ ఐక్యంగా బలంగా ఉంటే ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కోవచ్చన్న పంథాలో బిజెపి నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.



### భయపడొద్దు,

# నేనున్నాను

- టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!



జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

శుక్రవారం 7 ఆగస్టు 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో.... చార్టర్డ్ కౌంటెంట్ల పాత్ర కీలకం..!!

**ఐ సి ఏ ఐ 58వ రీజినల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న... రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.**





**అనంతపురం డెస్క్ ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం.**

మంగళగిరిలోని సి.కే. కన్వెన్షన్‌లో నిర్వహించిన ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (×జూ×) 58వ రీజినల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌ను ప్రారంభించిన మంత్రివర్యులు, అనంతరం వివిధ రంగాలకు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్లను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, పారదర్శక ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో వారి సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.

# నిరుద్యోగులకై... సమరం ఆగదు..!!



**......ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేతలకు ఉపాధి కల్పించాలి**

**.....చేనేత సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత.**

**దేశంలో...వ్యవసాయ రంగం తర్వాత చేనేతదే స్థానం.**

**జిల్లా రెవెన్యూ అధికారి**





**సోమందేపల్లి ఆగస్టు 7 సీమ వార్త**

మండల కేంద్రంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద శుక్రవారం డీఎస్సీ అక్రమాల పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అక్రమాలను నిరసిస్తూ నిర్వహించిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. తొలుత వైసిపి నాయకులతో కలిసి ఆమె వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఏళ్ల తరబడి కష్టపడి చదివి, ఉద్యోగమే జీవిత లక్ష్యంగా సిద్ధమైన లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం దారుణంగా ఛిద్రము చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఉద్యోగాల భర్తీలో పారదర్శకత, ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రభుత్వం రాజకీయ జోక్యంతో నియామకాలను కలుషితం చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో అర్హత లేని టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు కట్టబెట్టారనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని, నిజమైన అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది అని అలాంటి పవిత్రమైన వ్యవస్థలో అక్రమాలు చోటుచేసుకుంటే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలలో జరిగిన ప్రతి అక్రమంపై తక్షణమే సీబీఐ తో స్వతంత్ర, సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరారు.డీఎస్సీ అభ్యర్థులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు, అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకునే వరకు, విద్యార్థులు- నిరుద్యోగ యువత హక్కుల కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని ఉషశ్రీ చరణ్ గారు స్పష్టం చేశారు.ఉద్యోగం కోసం కష్టపడిన ప్రతి నిరుద్యోగికి న్యాయం జరిగే వరకు విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు డీఎస్సీ అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు మా సమరం ఆగదని మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి సవితమ్మ పై ఉషశ్రీ చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సవితమ్మ నన్ను కళ్యాణ దుర్గం నుండి వచ్చావని అంటున్నావు, గుమ్మనూరు జయరాం ఎక్కడ నుండి వచ్చాడు అదేవిధంగా ఎమ్మెస్ రాజు ఎక్కడి నుండి వచ్చాడు అంబికా లక్ష్మీనారాయణ ఎక్కడ నుండి వచ్చాడని మీ పార్టీకి ఒక న్యాయం మా పార్టీకి ఒక న్యాయమా అని నిలదీశారు. కర్ణాటక నుండి డీజిల్ పెట్రోల్ అక్రమంగా ఇక్కడికి తెచ్చే అమ్ముతున్నారని మట్టి ఏదేచ్ఛగా అనుకుంటున్నారని ఇసుక బాగా దోచేసి ఎక్కడపడితే అక్కడ అమ్ముకుంటున్నారన్నారు. బూతు కమిటీ సభ్యులకు రూ " 20, 25 వేలు ఇచ్చి వారిని భయపెడుతున్నావని స్థానిక ఎన్నికలలో వైసిపి ఏమిటో చూపిస్తామన్నారు. ప్రజలలోకి వెళ్లే ధైర్యం హక్కు మీకు లేదని, నా మీద కౌంటర్లు ఇవ్వండి అని బీరు బిర్యానీ బ్యాచ్ ని బ్రతిమలాడుతున్నావని నీకు దమ్ముంటే చీము నెత్తురు ఉంటే డైరెక్ట్ గా నా మీద కౌంటర్ ఇవ్వమని సవాల్ విసిరారు. సవితమ్మ నీకు జగన్ మోహన్ రెడ్డి గురించి నా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# చిలక మధును కలిసిన... ధర్మవరం ఆర్డీవో రామ్ భూపాల్ రెడ్డి.



**ధర్మవరం ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం**

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని ధర్మవరానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) రాంభూపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, దుశ్శాలువతో సత్కరించారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పరిపాలన అందించాలని తెలియజేశారు. ఆయన వెంట తహసీల్దార్ దేవరాజ్ కూడా ఉన్నారు.

# లోకల్ ఎలక్షన్... వార్ వన్ సైడ్ కావాలి..!!


**....ప్రజలకు సంక్షేమం --అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం**

**....గత ప్రభుత్వ విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తాం**

**....స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేద్దాం**

**.... పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**









**బుక్కపట్నం, ఆగస్టు 7: సీమ వార్త సాయంత్రం.** ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటా తెలుగుదేశం డోర్ టూ డోర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు.గత వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా తీవ్రంగా వెనుకబడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీవనోపాధుల కార్పొరేషన్ డైరెక్టర్ యశోద రాయుడు ,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు చెన్నకృష్ణ ,ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లలితా రవీంద్రారెడ్డి ,లావణ్య ,గంగాధర్ , జంగం వెంకటరాముడు, కిష్టప్ప , రామానాయుడు ,చంద్ర ,మంజు సుధీర్, చంద్రశేఖర్ ,జయరాం ,శ్రీనివాసులు , హరి ,క్లస్టర్ ఇంచార్జిలు ,బూత్ కన్వీనర్లు,కో కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జులు,గ్రామ కమిటి సభ్యులు ,డీలర్లు , యానిమీటర్లు ఫీల్డ్ అసిటెంట్లు టీడీపీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత మన జాతి సంపద..!!

**......ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేతలకు ఉపాధి కల్పించాలి.. .....చేనేత సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత.**

**.... దేశంలో...వ్యవసాయ రంగం తర్వాత చేనేతదే స్థానం. .....జిల్లా రెవెన్యూ అధికారి మలోల**

**అనంతపురం, ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం.**



ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు 12వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి మలోల మాట్లాడుతూ చేనేత మన జాతి సంపద దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చేనేత వస్త్రాలు ధరించడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాక మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోగలిగిన వారమవుతామన్నారు.చేనేత రంగానికి భారతదేశంలో సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. భారతీయ చేనేత కళాకారుల సృజన అద్భుతమైనదని చేనేతలు వస్త్రాలు నేయడంలో వారి ప్రతిభ అంతర్జాతీయ ఖ్యాతి గడించిందన్నారు. అగ్గిపెట్టలో ఇమిడిపోయే చీరలను నేసిన ఘనత భారత చేనేత కళాకారులదన్నారు. జాతిపిత గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని రాట్నం మన స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించిందన్నారు.

వ్యవసాయ రంగం తర్వాత దేశంలో అత్యధికులకు జీవనోపాధి కల్పిస్తున్నది చేనేత రంగమేనన్నారు. దేశంలో కోటి 30 లక్షల మందికి ఈ రంగం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుందని పరోక్షంగా మరో 9, కోట్ల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న చేనేత వస్త్రాల్లో 95% భారతదేశంలో చేనేత ఉత్పత్తి అవుతుంది. దేశంలో తయారవుతున్న వస్త్రాల్లో చేనేత వాటా 23% అన్నారు. మన చేనేత సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. 2015 ఆగస్టు 7న చెన్నైలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని చేనేత యొక్క విశిష్టతను వివరించడం జరిగిందన్నారు.1905,ఆగస్టు 7న కలకత్తా టౌన్ హాల్లో మొట్టమొదటిగా స్వదేశీ ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని స్వదేశీ వస్త్రాలనే వాడాలని అప్పటి నాయకులు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందువల్ల ప్రతి ఏటా ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవంగా పాటించాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత రంగం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేనేత రంగ ప్రయోజనాల కోసం అన్ని రకాల నూలును కొనడం, నిల్వ చేయడం మార్కెటింగ్ వంటి కార్యకలాపాలను కార్పొరేషన్ ద్వారా చేపడుతుందన్నారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న మన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలలోని 735 మంది చేనేత లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు రూ, 15,02,22,000/-రూపాయల మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముందు ఫాదర్ ఫెర్రర్ విగ్రహం నుంచి కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్ వరకు చేనేత కార్మికులు ప్లే కార్డులు చేత పట్టుకొని నా దేశం-నా చేనేత, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించండి, చేనేత మన జాతి సంపద దానిని కాపాడడం మనందరి బాధ్యత, అనే నినాదాలతో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి బసవరాజు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి అరుణకుమారి, జిల్లాలోని చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం
7 ఆగస్టు 2026

## ప్రపంచ ఆదివాస దినోత్సవాన్ని విజయవంతం చేయండి

.....ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్

ఆల్ ఇండియా ఏకలవ్యఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ ఉమాశంకర్, జిల్లా అధ్యక్షుడు చలపతి పిలుపు.



**గోరంట్ల ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం.** ఆగస్టు 9వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్యసాయి జిల్లా నలుమూల గిరిజన సోదరీ సోదరీమణులకు ఎస్ టి ఎస్ సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు గారిని కలిసి కార్యక్రమంలో చర్చించి జిల్లా నలుమూలల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనుల హక్కులు సంక్షేమం అభివృద్ధి సంబంధించిన ప్రధాన అంశాలపై చర్చించడంతోపాటు ప్రభుత్వం నుంచి గిరిజనులకు రావాల్సిన సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని జీవో నెంబర్ 52 ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకున్నట్లు తెలిపారు అలాగే గిరిజనులు సమగ్ర అభివృద్ధి ప్రభుత్వం మరింత కృషి చేయాలని డిమాండ్ చేశారు గిరిజన హక్కు సాధన కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన స్మరించుకుంటూ వారి ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు కావున సత్యసాయి జిల్లా పుట్టపర్తి లోని జిల్లా కలెక్టరేట్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమానికి జిల్లా నలుమూలల గిరిజన సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలపతి గౌరవ సలహాదారులు మునిస్వామి జిల్లాఉపాధ్యక్షులు గంగాధర్ మండల వైస్ ప్రెసిడెంట్ రమణప్ప. టౌన్ ప్రెసిడెంట్ నరసింహప్ప వైస్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

## పల్లెల్లో... డ్రై డే ఫ్రైడే పై జనానికి అవగాహన.

బూచేపల్లి గ్రామంలో నీటి నిల్వలు, దోమల నివారణ పై అవేర్నెస్.

పాల్గొన్న అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మే నాయక్.




**గోరంట్ల ఆగతీ 7 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, మందలపల్లి 2 సచివాలయం పరిధిలో గల బూచేపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫ్రైడే డ్రైడే గురించి ప్రజలకు తెలియజేసి ,లార్వాను గుర్తించి నిర్మూలించడం జరిగింది.అలాగే ఇంటి యొక్క ఆవరణ మరియు ఇండ్ల యందు నిలువ ఉన్న నీటిలో లార్వాను నిర్మూలించి అబెట్ ద్రావణం వేయడం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అందులో భాగంగా - చెక్ నిల్వ నీటిని గుర్తించాలని, పరిసర ప్రాంతాలు శుభ్రపరచుకోవాలని,నీటి నిల్వలపై మూతలు పెట్టుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ చర్యలో భాగంగా దోమల అభివృద్ధి చెందకుండా మరియు ప్రతి ఒక్కరూ దోమకాటుకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి కాలువలను శుభ్రపరచు కోవాలని ప్రతి ఒక్కరూ సాయంత్రం వేళలో వేపాకు పొగ వేసుకోవాలని, కచ్చితంగా దోమతెరలు వాడాలని, అలాగే పూర్తిగా కప్పబడిన దుస్తులు ధరించాలని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ లక్ష్మే నాయక్ , ఎం పి హెచ్ సి ఓ వెంకటేశ్వర్లు , డి ఎం ఓ ఆఫీస్, స్థానిక హెల్త్ అసిస్టెంట్ లు ఎం ఎల్ హెచ్ పి , ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## రెండో రోజు కూడా రిలే నిరాహార దీక్ష



**మడకశిర ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ 2025 స్కాం పై సిబిఐ విచారణ చెయ్యాలని డీఎస్సీ లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కూడా రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈనెల 6 నుంచి 9 వ తేదీ వరకు జరుగు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు రమేష్ రెడ్డిగారు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీగోవర్ధన్ రెడ్డి రాష్ట్ర వక్కలిగా విభాగ అధ్యక్షులు రంగేగౌడ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, మండల కన్వీనర్ కళ్ళుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి అన్సర్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసింబేగ్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున, నియోజకవర్గ రాజ సెల్ అధ్యక్షులు శివన్న, పట్టణ ఉపాధ్యక్షులు గోపి,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఎస్ బాబు,మాజీ కోఆప్షన్ మెంబర్ ఫక్రుద్దీన్ భాష, మాజీ దీజ సెల్ కార్యదర్శి నాగరాజు,నియోజక వర్గం పబ్లిసిటి అధ్యక్షులు సికిందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ రెడ్డి, అకంపల్లి నాగభూషణ రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్, పట్టణ బూత్ మేనేజర్ రవీంద్రారెడ్డి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, పట్టణ కార్యదర్శి నరసింహస్వామి,మాజీ సర్పంచ్ శివగంగప్ప,పంచాయతీ అధ్యక్షులు అధ్యక్షులు నరసేగౌడ్, బాలకృష్ణరెడ్డి, వివిధ విభాగాల అధ్యక్షులు భోజీ,శివరాజ్, దివాకర్,చంద్రశేఖర్, విశ్వనాథ గౌడ, రవికుమార్, సికందర్,సుధాకర్, శివగంగప్ప, చాంద్ బాషా, నాగభూషణ్ రెడ్డి నరసింహులు నాగేంద్రప్ప, మల్లేషప్ప సుదర్శన్, వద్రపాల్యశీ మంజునాథ్, లక్ష్మీనారాయణ గౌడ, నరసింహమూర్తి, కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరవడం జరిగింది.

## కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, మడకశిరలో విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**మడకశిర ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం** మడకశిర న్యాయవాదుల సంఘం కోర్టు విధులను బహిష్కరించి తమ నిరసన తెలియజేశారు, గత కొద్ది రోజుల క్రితం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం మండగిరి బహిరంగ సభలో మాట్లాడుతూ 90 రోజుల్లో కర్నూలు యందు శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు .అందుకు భిన్నంగా కొన్ని పత్రికలు కర్నూలు నందు శాశ్వత హైకోర్టు బెంజ్ కాకుండా క్యాంపు కోర్టు, లేక మొబైల్ కోర్టు, లేక సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు కాబోతున్నదని రావడం రాయలసీమ ప్రాంత ప్రజలను అయోమయానికి గురిచేసింది అలాంటి కోర్టు రాయలసీమ ప్రజలకు అవసరం లేదని రాయలసీమ ప్రజల ఆశ, ఆకాంక్ష ,మనోవాంఛ, శాశ్వత హైకోర్టు ఏర్పాటు చేయాలని, మన ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర లలో హైకోర్టు శాశ్వత బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగానే మన రాయలసీమలో కర్నూలు నందు శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని స్పష్టమైన ప్రకటన చేయాలని, లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అశ్వర్థ నారాయణ సీనియర్ న్యాయవాదులు మంజునాథ రెడ్డి ,రాధాకృష్ణ, సీ ఎన్ శ్రీనివాసులు, ఉమేష్ చంద్ర, హెచ్ఎస్ క్రిష్టప్ప సి సురేష్ రాజు,హనుమంత రాయుడు, విజయ భాస్కర్, నరసింహమూర్తి, నటరాజ్, బాబు నాయక్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## గోరంట్లలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు.



**గోరంట్ల ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మండల చేనేత కార్మికులు 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత రెండవ స్థానం చేనేతరంగాని దేనని చేతి వృత్తిలో చేనేత రంగానిది పెట్టింది పేరని కార్మికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కుమ్మర చౌడప్ప, ఈశ్వర, పుడగుండ్లపల్లి రాము, ప్రభాకర, హరి, రవి, శ్రీనివాసులు, ఆంజనేయులు, వెంకటేష్, ఉమాపతి, రాము, నాగభూషణ, శివానంద, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం లో... వెంకటేషుని ఆభయం.

ప్రభుత్వ పింఛన్ వచ్చే వరకు సొంత ఊరి వృద్ధునికి... సొంత పింఛన్ సొమ్ము.

టిడిపి తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేష్ ఔదార్యం.



**గోరంట్ల ఆగస్టు 7 సీమ వార్త సాయంత్రం.** ఇంటింటికి రెండేళ్ల నమ్మకం మరియు అభివృద్ధి కార్యక్రమంలో సొంత గ్రామానికి చెందిన వృద్ధుడు కాగనపల్లి హరిజన రంగప్ప కి కొన్ని సాంకేతిక కారణాల వల్ల పెన్షన్ రాకపోవడంతో ప్రభుత్వం నుంచి పెన్షన్ వచ్చేవరకు ఆ వృద్ధునికి సొంత డబ్బు పింఛన్ గా ఇచ్చేందుకు ముందుకు వచ్చాడు కాగాన పల్లి గ్రామానికి చెందిన మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వాల్మీకి వెంకటేష్. అనుకున్నదే తడువుగా బాధిత వృద్ధుడు హరిజన రంగప్పకు ఈనెల పెన్షన్ సొమ్ము రూ, 4 వేల నగదును అందజేసి తన మానవత్వాన్ని తన స్వగ్రామం పైన ఉన్న మమకారాన్ని చాటుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండీ 2019 వరకూ వచ్చిన వృద్ధాప్య పింఛన్ ను వైస్సార్ ప్రభుత్వంలో తొలగిస్తే ఆ వృద్ధుడికి పెన్షన్ ఇప్పిస్తాము అని భరోసా ఇచ్చి, అతని ఆర్థిక పరిస్థితి బాగా లేనందున, ప్రభుత్వం పెన్షన్ శాంక్షన్ చేసి ఇచ్చే వరకు తన స్వంత ఖర్చుతో పెన్షన్ ఇస్తాను అని హామీ ఇచ్చి మంత్రి సవితమ్మ ఆశీస్సులతో ఆగష్టు 1వ తేదీన ఇవ్వాల్సిన పెన్షన్ ఇచ్చి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎస్టీయూ రాష్ట్ర కమిటీ లో సుధాకర్ కు చోటు




**సోమందేపల్లి ఆగష్టు 7 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సుధాకర్ ఎస్టీయూ రాష్ట్ర సిపిఎస్ కమిటీ కో కన్వీనర్ గా ఎన్నికయ్యారు. విజయవాడలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని సిపిఎస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సుధాకర్ పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ఎస్టీయూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు స్నేహితులు ఆయనను అభినందించారు.

## సోమందేపల్లిలో 12 వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

--మండల చేనేత కార్మికుల సంఘం ర్యాలీ



**సోమందేపల్లి ఆగష్టు 7 సీను వార్త సాయంకాలం** మండల కేంద్రంలో 12 వ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేత కార్మికులు చేనేత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులందరూ చేనేత సర్కిల్ ,అంబేద్కర్ సర్కిల్ , వాల్మీకి సర్కిల్ మీదుగా వెళ్లి చేనేత కార్మికుల-ఐక్యత వర్ధిల్లాలి అంటూ"జై చేనేత జై జై చేనేత" అని నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. చేనేత స్తంభం వద్దకు చేరుకొని చేనేత కార్మికులతో కలిసి చేనేత జెండాను ఆవిష్కరించారు. చేనేత 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ అధ్యక్షతన స్థానిక చేనేత కార్మికుడు సాయి నగర్ కు చెందిన ఖాసీంతో చేనేత జెండాను ఆవిష్కరించగా నల్లగుండ్ల శ్రీనివాసులుతో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ చేనేతలకు ఆగష్టు 7 వ తేదీ ఒక పండుగ వాతావరణమని రాష్ట్రంలోని చేనేత కార్మికులందరూ ఎంతో సంతోషంతో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ మంగళగిరిలోనే చేనేత గర్జన, 48 గంటల చేనేత దీక్ష, మరియు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు ఈ పోరాటాల ఫలితమే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, నేడు నేతన్న సేవ పేరుతో చేనేత కార్మికుల ఖాతాలోకి రూ"25000/-లు జమ, అంతేకాకుండా "నేతన్న సేవ" లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు గమనించి మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికునికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలా లేని పక్షంలో నిజమైన ఒక్క చేనేత కార్మికుని అన్యాయం జరిగితే ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి మండలంలోని చేనేత కార్మికులందరిని కలుపుకొని వారికి న్యాయం జరిగేంత వరకు ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి చాంద్ భాషా, సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ చేనేత మండల కార్యదర్శి జింకా నాగరాజు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు దాసరి సుధాకర్, బాలం కృష్ణయ్య, కురబ శ్రీనివాసులు, బెస్త కిష్టప్ప, బెస్త వెంకటేశులు,మంచాల హరి, పోతులయ్య, రామాంజనేయులు మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం




**సోమందేపల్లి ఆగష్టు 7 సీమ వార్త** సోమందేపల్లి ప్రాజెక్ట్ పరిధిలో గల సోమందేపల్లి మరియు పరిగి మండలాల పరిధిలో గల హెల్పర్స్ కి డాక్టర్ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ వెంకటలక్ష్మి, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చెర్మెన్ వెంకటరమణ విచ్చేసారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు, సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లి పాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని నవజాత శిశువుకుశిశువుకు తల్లి పాలు అత్యుత్తమమైన, సంపూర్ణమైన ఆహారమని పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలను కొలస్ట్రం అంటారని దీనిని "మొదటి టీకా" అని కూడా పిలుస్తారని తెలిపారు. ఇందులో వ్యాధులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం, శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలని మొదటి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఈ కాలంలో నీరు, తేనె, గ్లూకోజ్ లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలను కొనసాగించడం మంచిదని తల్లి పాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరని ఇవి సులభంగా జీర్ణమవుతాయని విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయ న్నారు. శిశువు ఎదుగుదలకు కావలసిన అన్ని పోషకాలు సరైన మోతాదులో తల్లి పాలలో లభిస్తాయని తల్లి పాలివ్వడం వల్ల తల్లికి కూడా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రసవం తర్వాత గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుతుంది, రక్తస్రావం తగ్గు తుందని అలాగే రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తల్లి - శిశువు మధ్య ప్రేమ, అనుబంధం మరింత బలపడుతుం దన్నారు. అందువల్ల ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలనుఅందించాలని కుటుంబ సభ్యులు కూడా తల్లికి అవసరమైన విశ్రాంతి, పౌష్టికాహారం అందించి ఆమెను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ విషయాలు అన్ని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. వెంకటరమణ మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానం అని తల్లికి మించిన దైవం లేదని తెలిపారు. మహిళలు ఎంతో ఒత్తిడికి గురి అవుతుంటారని కాబట్టి రోజు కొంతసమయం యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతు మనకు జన్మ ఇచ్చిన తల్లిని మాతృ దేవుదేవోభవ అని కొనియాడుతూ తల్లి పాలు వరం అని బిడ్డ పుట్టినప్పటి నుండి 2 సంవత్సరాల వరకు తల్లి పాలు తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడీ సెంటర్స్ ని హెల్పర్స్ జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి,ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, సూపర్వైజర్ శుభారాణి, లలితమ్మ, అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం
7 ఆగస్టు 2026

# హాస్టల్ విద్యార్థుల అవస్థలపై... కాషాయ దళం కన్నెర్ర

వార్డెన్ నిర్లక్ష్యంపై.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన వైనం.
గోరంట్ల లో బీసీ హాస్టల్ సందర్శించిన.... బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ బృందం.






**గోరంట్ల ఆగస్టు 07 సీమ వార్త సాయం(త్రం.** గోరంట్ల పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందిస్తూ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం హాస్టల్లో సందర్శించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు తదితర పార్టీ నాయకులు ఉదయమే హాస్టల్ చేరుకుని అక్కడి పరిస్థితులు గమనించి సమస్యలపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో భోజనం సరిగా పెట్టడం లేదని, స్నాక్స్ ఇవ్వడం లేదని, మినరల్ వాటర్ ఇవ్వకపోవడంతో కొళాయి నీళ్లు తాగుతున్నామని,హాస్టల్ వార్డెన్ 20 రోజులకు ఒక్కసారి హాస్టల్ కి వస్తాడు అని, అక్కడ ఉన్న నిత్యవసర వస్తువులు అమ్మేస్తూ మా కడుపులో కొడుతున్నాడని హాస్టల్ విద్యార్థులు ఎంతో ఆవేదనతో బిజెపి నాయకులకు వివరించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి కోట్లు ఖర్చు పెడుతుంటే ఇక్కడ అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, దీనిపైన అధికారులు తక్షణమే స్పందించి అక్కడున్న వార్డెన్ ఆంజనేయులు ని విధుల నుండి సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ దృష్టి కూడా తీసుకెళ్తాము హాస్టల్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ శ్రీ సత్య సాయి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేధర శ్రీనివాసులు ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం స్టేట్ కౌన్సిల్ మెంబర్ సింగల్ విండో డైరెక్టర్ పి గంగాధర్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కె హరీష్ మండల ప్రధాన కార్యదర్శి భజంత్రీ శంకర మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటక గడ్డపై....ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం.

**టిడిపి నేత, మాజీ ఖాదీ బోర్డు డైరెక్టర్ పాపన్న ఆధ్వర్యంలో కార్యక్రమాలు.**



**ఎలాహంక ( కర్ణాటక) ఆగస్టు 7 సీమ వార్త సాయం(త్రం.** బెంగుళూరు మహానగరం ఎలంక విభాగంలో జాతీయ చేనేత దినోత్సవం జరిగింది కర్ణాటక రాష్ట్ర నేత కార్మిక సంఘ అధ్యక్షుడు చిన్నప్ప ఆంధ్ర ప్రదేశ్ మాజీ ఖాదీ బోర్డు డైరెక్టర్ దేవాంగం పాపన్న రాజశేఖర్ చంద్రశేఖర్ పృథ్వీ సాయి హరీష్ చౌడప్ప నరసింహులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర చేనేత అధ్యక్షులు చిన్నప్ప మరియు పాపన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైన చేనేతలకు 25000 సాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి లోకేష్ బాబుకి మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత లిచేనేతలకు బ్రాండ్ అంబాసిడర్ గా లోకేష్ బాబు వ్యవహరిస్తూ చేనేతుల అభివృద్ధికి దోహదపడుతున్నారని పేర్కొన్నారు.

## దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

**కూటమి ప్రభుత్వాన్ని కోరిన... దేవాంగ అభ్యుదయ సంఘం స్టేట్ కోఆర్డినేటర్ పాపన్న.**



**ఎలాహంక ( కర్ణాటక) ఆగస్టు 7 సీమ వార్త సాయం(త్రం.** రాష్ట్రంలో దేవంగ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేనేతల కోసం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ రాష్ట్ర వెల్ఫేర్ కోఆర్డినేటర్ కేవలం పాపన్న పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్లో కొన్ని లక్షల్లో దేవాంగ కులస్తులు ఉన్నారు వీరి కోసం దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని లోకేష్ బాబుకు విజ్ఞప్తి చేశారు దేవాంగులు నూటికి నూరు శాతం తెలుగుదేశం ప్రభుత్వానికి అండగా ఉంటారని తెలియజేశారు అద్దె ఇంట్లో ఉన్నవారికి కూడా అద్దె ఇంట్లో మగ్గం వేసుకున్న వారికి కూడా 25000 ఇవ్వాలని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్లో దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ దేవంగం పాపన్న మరియు పృద్వి సాయి కుమార్, రాజశేఖర్ చిన్నప్ప చంద్రశేఖర్ డిమాండ్ చేశారు

## వైభవంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పుష్పయాగం





**అమరాపురం ఆగస్టు 7 సీమవార్త సాయం(త్రం** మండల కేంద్రమైన అమరాపురంలోని పురాతన చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్త భరత్ రాజ్ హార్డ్వేర్స్ యజమాని భరత రాజు, కుమారులు అశోక్, సంతోష్ ల ఆధ్వర్యంలో పుష్ప యాగం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహానికి ఆలయ అర్చకులు హరీష్ బటర్ ఆధ్వర్యంలో వేద పండితులు తెల్లవారుజామున అభిషేకం,కుంకుమార్చన, సహస్రనామం కార్యక్రమాలు నిర్వహించి పూలతో అలంకరణ చేసే విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవమూర్తిని పట్టణంలోని ప్రముఖ వీధుల గుండా ముత్యాల పల్లకిలో ఆర్యవైశ్య మహిళా మాతల సమక్షంలో అమ్మవారి కీర్తనలు భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా హోమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 108 రకాల పూలతో అమ్మవారికి పుష్పయాగం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో యం.భరతరాజుకుటుంబ సభ్యుల చే నిర్వహించబడినది.ఈ ప్రాంతంలో పుష్పయాగం నిర్వహించడం ఇదే ప్రథమసారి కావడం ద్వారా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా భరతరాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు సమృద్ధిగా పంటలు పండించి సిరులతో హాయిగా ఉండాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రశేఖర్ గుప్తా, రాము, రాఘవేంద్ర గుప్తా,శ్రీధర్,బాలాజీ, వేణు, ముత్యాల సత్యనారాయణ, మంజునాథ్, సిద్ధేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## చాలకూరు చెరువుల పునరుద్ధరణ ప్రారంభం



**సోమందేపల్లి ఆగష్టు 7 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని చాలకూరు గ్రామం చెరువుల పునరుద్ధరణ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం కూటమి నాయకులు చెరువు కట్టలపై కంపచెట్లను తొలగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, 5 మ్యాన్ కమిటీ సభ్యులు నీరు గంట చంద్రశేఖర్, భాను కీర్తి స్వామి, సిద్ద లింగప్ప, చల్లాపల్లి రామకృష్ణ, చాకర్లపల్లి శ్రీరాములు ,చెరువుకట్ట ప్రెసిడెంట్ లక్ష్మి నరసప్ప, ఉప సర్పంచ్ తిరుమలేశప్ప, రామాంజి, నరేష్ ,చాలకూరు కూటమి నాయకులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల 517 వ పట్టాభిషేక మహోత్సవం

-- శ్రీకృష్ణదేవరాయల జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించాలి
-- మండల బలిజ సంఘం నాయకులు




**సోమందేపల్లి ఆగష్టు 7 సీమ వార్త సాయంకాలం** మండలంలోని శ్రీకృష్ణదేవరాయల 517 వ పట్టాభిషేకం మహోత్సవాన్ని శుక్రవారం స్థానిక బలిజ కులస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల బలిజ సంఘం అధ్యక్షుడు అశ్వర్థప్ప మాట్లాడుతూ నేడు సాగునీరు తాగునీరు అందుతుందంటే అది శ్రీకృష్ణదేవరాయల చొరవేనని ఎన్నో చెరువులను తవ్వించి నీటిని సంరక్షించేందుకు అప్పటి శ్రీకృష్ణదేవరాయలు కంకణం కట్టుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించే విధంగా ఉండాలని వారు కోరారు. శ్రీకృష్ణదేవరాయలను ఇప్పటి యువతకి ఎంతో ఆదర్శమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో బలిజ సంఘం అధ్యక్షులు పొత్తలమ్ అశ్వర్థప్ప, జవాజీ తిప్పన్న, గుడిపల్లి రంగప్ప, ఆగసాని చలపతి,చింతలప్ప, పీజీ. సుబ్రహ్మణ్యం, కిరణ్, కొత్తపల్లి కుమార్, కొత్తపల్లి అంజి, వెంకటస్వామి, పసుపులేటి సోము, సవరం శ్రీనివాసులు,ఆకుల రాము, నిమ్మకాయల పరందమా,అశోక్, మారుతీ నగర్ శ్రీరాములు, వెంకటనారాయణ, సజ్జప్ప, చరణ్, ప్రజాశక్తి విలేకరి శ్రీనివాసులు, విలేకరి సాయి, గాంధీనగర్ క్రిష్టప్ప, పృథ్వి అమరప్ప,సిరివెలు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పురం లో.....శ్రీకృష్ణదేవరాయల 517 వ పట్టాభిషేక మహోత్సవం.

హిందూపురం బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు.




**హిందూపురం ఆగష్టు 7 సీమ వార్త సాయంకాలం.** హిందూపురం పట్టణంలోని కృష్ణదేవరాయుల విగ్రహం వద్ద శ్రీకృష్ణదేవరాయల 517 వ పట్టాభిషేకం మహోత్సవాన్ని శుక్రవారం స్థానిక బలిజ కులస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సంఘ నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పట్టణ బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ నేడు సాగునీరు తాగునీరు అందుతుందంటే అది శ్రీకృష్ణదేవరాయల చొరవేనని ఎన్నో చెరువులను తవ్వించి నీటిని సంరక్షించేందుకు అప్పటి శ్రీకృష్ణదేవరాయలు కంకణం కట్టుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. శ్రీకృష్ణ దేవరాయల జయంతిని వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించే విధంగా ఉండాలని వారు కోరారు. శ్రీకృష్ణ దేవరాయలను ఇప్పటి యువతకి ఎంతో ఆదర్శమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో బలిజ సంఘం నాయకులు పాల్గొన్నరు.

## మల్లెల గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

.....తల్లిపాలలోనే శిశువు సంపూర్ణ ఎదుగుదలకు అవసరమైన పోషకాలు



**గోరంట్ల ఆగష్టు 7 సిమ వార్త సాయం(త్రం.** గోరంట్ల మండలంలోని మల్లెల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారం అని పేర్కొన్నారు. శిశువు పుట్టిన వెంటనే వచ్చే మొదటి పాలు అయిన ముర్రుపాలు బిడ్డకు ఎంతో విలువైనవని తెలిపారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే పదార్థాలు అధికంగా ఉండటంతో పాటు, శిశువును అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయని వివరించారు.తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు, నీరు మరియు రోగనిరోధక శక్తిని పెంచే పదార్థాలు సమతుల్యంగా ఉంటాయని తెలిపారు. ప్రోటీన్లు శిశువు శరీర నిర్మాణానికి, కండరాలు మరియు ఇతర కణజాలాల అభివృద్ధికి ఉపయోగ పడతాయని, తల్లిపాలలో ఉండే సులభంగా జీర్ణమయ్యే ప్రోటీన్లు చిన్నారికి అనుకూలంగా ఉంటాయని చెప్పారు. కొవ్వులు శిశువు మెదడు మరియు నాడీ వ్యవస్థ అభివృద్ధికి, శరీరానికి అవసరమైన శక్తిని అందించడానికి ముఖ్యమైనవని తెలిపారు. తల్లిపాలలో ఉండే ప్రత్యేకమైన కొవ్వు ఆమ్లాలు మెదడు మరియు కంటి చూపు అభివృద్ధికి సహాయపడతాయని వివరించారు.కార్బోహైడ్రేట్లలో ముఖ్యమైన లాక్టోస్ శిశువుకు శక్తిని అందించడంతో పాటు మెదడు అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. తల్లిపాలలో ఉండే ఒలిగోశాకరైడ్లు వంటి ప్రత్యేక పదార్థాలు శిశువు పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతూ బిడ్డ పెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు .ఈ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్త శ్రీకన్య,సహాయకురాలు కవిత, గర్భవతులు,బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం సందర్బంగా దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన బొంబాయి రమేష్ నాయుడు



**యాడికి ఆగష్టు 07 ( సీమ వార్త సాయంకాలం )** యాడికి మండల కేంద్రంలోని కోట వీధి నందు గల శ్రీ దుర్గ మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు గారు మాజీ ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ మరియు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్,వార్డ్ సభ్యులు గజ్జి బాల పెద్దయ్య వైసీపీ నాయకులు పొంతల కిట్టయ్య, చిన్నోడు,రంగా,శీనా, రాజా, చలపతి తదితరులు పాల్గొనడం జరిగింది

## భారతీయ జనతా పార్టీలోకి పలువురి చేరిక



**ఓబులదేవరచెరువు (ఆగస్టు8)సీమవార్త సాయం(త్రం:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు చేస్తున్న సేవ,దేశాభివృద్ధి ని చూసి భారతీయ జనతా పార్టీలోకి చేరినట్లు పలువురు తెలిపారు.మండల కేంద్రమైన ఓడి చెరువులో బిజెపి కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ వీరాంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేవైఎం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి అరివేటి నరేష్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి తదితర విషయాలను వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.సీనియర్ నాయకులు రంగారెడ్డి, అశ్వతప్ప,మండల ప్రధాన కార్యదర్శి సురేష్,ఆకుతోట పల్లి కిష్టప్ప,మురళి,జగదీష్, వెంకట శివ, లక్ష్మీనారాయణ, ఓబులేసు, నరసింహులు తదితర పార్టీ నాయకుశ్రీబ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగోడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం



**సోమందేపల్లి ఆగష్టు 7 సీమ వార్త సాయంకాలం** రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధించిన విజయాలపై మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంతో ప్రజలకు ప్రభుత్వం అందజేసిన కరపత్రాలను అందజేస్తూ పార్టీపై ప్రజల ఆశీర్వాదం ఉండాలని తుంగోడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,మండల కన్వీనర్ వెంకటేష్, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, సిద్ద లింగప్ప, రామకృష్ణ, శ్రీరాములు, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881